Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# క్రిప్టో కరెన్సీలను నిషేధించాల్సిందే

అవి పోంజీ పథకం లాంటివి

కార్పొరేట్ వ్యవహారాల శాఖ



దిల్లీ: దేశీయంగా క్రిప్టో కరెన్సీల వినియోగాన్ని నిషేధించాలంటూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో భాగమైన 'ద ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ'(ఐఈపీఎఫ్) పిలుపునిచ్చింది. 'క్రిప్టోకరెన్సీ అనేది పోంజీ పథకం లాంటిది. తప్పనిసరిగా నిషేధం విధించాల్సిందే. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మేం కోరుతున్నాం. నిషేధం విధించకపోతే మదుపర్లకు హాని కలుగుతుంద'ని కార్పొరేట్ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి, ఐఈపీఎఫ్ సీఈఓ అనురాగ్ అగర్వాల్ పేర్కొన్నారు. బిట్‌కాయిన్ల వంటి క్రిప్టోకరెన్సీల నిషేధంపై ముసాయిదా బిల్లు విషయంలో అంతర్ మంత్రిత్వ చర్చలను ప్రభుత్వం ప్రారంభించిందన్న వార్తల నేపథ్యంలో అగర్వాల్ వ్యాఖ్యలు వెలువడడం గమనార్హం. ఇప్పటికే 'క్రిప్టోకరెన్సీల నిషేధం, డిజిటల్ కరెన్సీల అధికారిక నియంత్రణ బిల్లు-2019' పేరిట ఒక ముసాయిదా ప్రభుత్వ విభాగాల్లో పంపిణీ అవుతోందని ఒక ఆంగ్ల పత్రిక పేర్కొంది. క్రిప్టోకరెన్సీ నియంత్రణలపై ఒక ముసాయిదా తీసుకురావడానికి ఆర్థిక కార్యదర్శి సుభాశ్ చంద్ర గార్గ్ నేతృత్వంలో కమిటీని గతేడాది ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. పలు ప్రభుత్వ విభాగాలు అన్ని రకాల క్రిప్టోకరెన్సీల విక్రయం, కొనుగోలు, జారీలపై పూర్తి నిషేధం విధించడానికి ఆమోదం కూడా తెలిపాయి.మే నెలలో క్రిప్టోకరెన్సీల నిషేధం ముసాయిదా బిల్లుపై తుది నిర్ణయం తీసుకుంటారు.

**కొత్త యాప్:** అక్రమ పద్ధతుల్లో డిపాజిట్లు సమీకరించే పథకాల (పోంజీ పథకాలు) నుంచి మదుపర్లను రక్షించడం కోసం, అటువంటి పథకాల సమాచారంతో ఒక మొబైల్ యాప్‌ను ప్రభుత్వం తీసుకురానుంది.ఫిర్యాదులనూ ఆ యాప్ ద్వారా తీసుకుని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని అనురాగ్ అగర్వాల్ పేర్కొన్నారు.

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org